# 'తరిణి' యాత్ర.. నారీమణులదే పాత్ర

## కజిండ్ 2024




వార్తల్లో ఎందుకు ఉంది ?

- భారతదేశం-కజకిస్థాన్ జాయింట్ మిలిటరీ వ్యాయామం -2024 (KAZIND-2024) 8వ ఎడిషన్ , సూర్య ఫారిన్ ట్రైనింగ్ నోడ్ ఔలి, ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైంది.
- KAZIND ఉమ్మడి వ్యాయామం, 2016 నుంచి ఏటా నిర్వహిస్తున్నారు.
- ఈ జాయింట్ ఎక్సర్‌సైజ్ గత ఎడిషన్ కజకిస్థాన్‌లోని ఓటార్‌లో జరిగింది.
- ఈ జాయింట్ ఎక్సర్‌సైజ్ జుఎ|శ్రీ్రా-2024 ఇరువైపులా ఉమ్మడి కార్యకలాపాలను నిర్వహించే వ్యూహాలు, విధానాల్లో ఉత్తమ పద్ధతులు పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది.
- రెండు స్నేహపూర్వక దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంపొందించడంతో పాటు రక్షణ సహకారాన్ని కూడా ఈ ఉమ్మడి వ్యాయామం మెరుగుపరుస్తుంది.

## మిషన్ అమృత్

अमृत 2.0
Atal Mission for Rejuvenation and Urban Transformation

- స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మిషన్ అమృత్ కింద పట్టణ, నగర ప్రాంతాల్లో నీటివనరులను మురుగునీటి వ్యవస్థలను శుద్ధి చేసే కర్మాగారాలను దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.
- దేశవ్యాప్తంగా మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా పరిశుభ్రతను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో 2014లో స్వచ్ఛ భారత్ మిషన్‌ను, అలాగే దేశవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో 2.68 కోట్ల నల్లా కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యాన్ని కల్పించి, ఉపరితల, భూగర్భ జలాలను సంరక్షించడంతో పాటు, వాటిని పునరుద్ధరించాలన్న లక్ష్యంతో 2021లో అమృత్ 2.0 కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం ప్రారంభించింది.
- అయితే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న జలవనరులను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో మిషన్ అమృత్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## జమిలి ఎన్నికలపై మూడు బిల్లులు

- జమిలి ఎన్నికలకు సంబంధించి రానున్న పార్లమెంటరీ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం రెండు రాజ్యాంగ సవరణ బిల్లులతో పాటు ఒక సాధారణ బిల్లును ప్రవేశపెట్టనుంది.

**ప్రతిపాదిత మొదటి రాజ్యాంగ సవరణ బిల్లు**

- ప్రతిపాదిత మొదటి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా నిబంధనలను రూపొందించడం జరుగుతుంది.
- లోక్‌సభ, అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీల పదవీకాలం, రద్దుకు సంబంధించి 83(2) అధికరణను సవరించి కొత్తగా సబ్ క్లాజ్ (3), (4)లను చేరుస్తారు.
- 327 అధికరణను సవరించి ఏకకాల ఎన్నికలు (simultaneous elections) అనే పదాన్ని చేరుస్తారు. ఈ బిల్లుకు కనీసం సగం లేదా 50% రాష్ట్రాలు ఆమోదించాల్సిన అవసరం లేదని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది.

**ప్రతిపాదిత రెండో రాజ్యాంగ సవరణ బిల్లు**

- ఈ బిల్లు ప్రకారం, రాష్ట్రాల వ్యవహారాలకు సంబంధించి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటు పురపాలిక సంఘాలు, పంచాయతీ సంస్థలకు ఏకకాలంలోనే ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన నిబంధనలకు సంబంధించినది.
- లోక్‌సభ-రాష్ట్ర శాసనసభ ఎన్నికలతో పాటు పురపాలక సంఘాలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేలా 324-ఏ అధికరణాన్ని సవరించడమే ఈ బిల్లు ఉద్దేశం.
- ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి రెండో సవరణకు మాత్రం రాష్ట్రాల శాసనసభల ఆమోదం ఉండాలి.




**మూడోది సాధారణ సవరణ బిల్లు**

- ఈ బిల్లు సాధారణ సవరణ బిల్లు. ఇందులో, లెజిస్లేటివ్ అసెంబ్లీలు ఉన్న పుదుచ్చేరి, జమ్మూకశ్మీర్, ఢిల్లీ వంటి కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి చట్టాల్లో సవరణలు చేసే నిబంధనలను ఉంటాయి.
- ఈ కేంద్ర పాలితప్రాంత అసెంబ్లీల నిబంధనలను, మొదటి రాజ్యాంగ సవరణ బిల్లులో ప్రతిపాదించిన రాష్ట్రాల్లో శాసనసభలు, లోక్‌సభ నిబంధనలతో పాటు సవరణలు చేయడానికి ఈ బిల్లు ప్రవేశపెట్టనున్నారు.

**ఈ బిల్లు ప్రతిపాదించిన సవరణలు**

- గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ, 1991 చట్టాన్ని సవరించడం.
- గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ యాక్ట్-1963ని సవరించడం.
- జమ్మూకశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం-2019ని సవరించడం.
- ఈ బిల్లుకి కూడా రాష్ట్రాల సమ్మతి అవసరం లేదు.

**కొన్ని ముఖ్యాంశాలు**

- దేశవ్యాప్తంగా ప్రజల ఏకాభిప్రాయాలను సేకరించిన తర్వాత దశలవారీగా దీన్ని అమలు చేయనుంది.
- జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ మొత్తం 18 సవరణలు సిఫారసు చేసింది.
- అందులో ప్రస్తుతం ఉన్న ఆర్టికల్స్‌లో 12 కొత్త సబ్ క్లాజ్‌లను చేర్చడం, అసెంబ్లీలు ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి మూడు చట్టాలను సర్దుబాటు చేయడం ఉన్నాయి.
- మొదటి దశలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది.
- 100 రోజులకు రెండో దశలో పంచాయతీలు, మున్సిపాలిటీల వంటి స్థానిక సంస్థలకు ఎలక్షన్స్ నిర్వహించాలని సూచించింది.
- కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ల మధ్య సమన్వయం కోసం ఉమ్మడి ఎలక్టోరల్ రోల్ ఉండాలని హై లెవల్ కమిటీ సూచించింది.


## నారీమణుల సాహసయాత్ర

- భారత నావికాదళానికి చెందిన మహిళా లెఫ్టినెంట్ కమాండర్లు దిల్నా, రూపా ఇద్దరూ సముద్రాల పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఎనిమిది నెలలు పాటు సముద్రంపై ప్రపంచాన్ని చుట్టిరావడానికి గోవా నుంచి బయలుదేరారు.
- భారత నావికాదళానికి చెందిన ఐఎన్ఎస్-వీ 'తరిణి' నౌకలో బయల్దేరిన వీళ్లు మొత్తం 21,600 నాటికల్ మైళ్లు (23,335 కిలోమీటర్లు) దూరం ప్రయాణించి వచ్చే ఏడాది మే నెలలో గోవాకు తిరిగి వస్తారు.
- ఈ సాహసోపేతమైన యాత్రను చీఫ్ ఆఫ్ ద నేవల్ స్టాఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి ప్రారంభించారు.



- కేరళలోని కాలికట్‌లో జన్మించిన దిల్నా 2014లో, పుదుచ్చేరికి చెందిన రూపా 2017లో ఇండియన్ నేవీలో చేరారు.

## స్పేస్ఎక్స్ క్రూ 9 మిషన్



- ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్లో చిక్కుకుపోయిన ఇద్దరు వ్యోమగాములను (సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్) భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా చేపట్టిన స్పేస్ ఎక్స్ క్రూ 9 మిషన్ (SpaceX Crew-9 mission) ) (రెస్క్యూ మిషన్) ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానమైంది.
- ఫాల్కన్ 9 రాకెట్‌లో సాధారణంగా నలుగురు ప్రయాణించవచ్చు. నిక్ హేగ్, రష్యన్ కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ ఆస్ట్రోనాట్స్ మాత్రమే అందులో వెళ్లారు. మిగిలిన రెండు సీట్లు సునీత, విల్ మోర్ తిరుగు ప్రయాణానికి కేటాయించారని, నలుగురూ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భూమికి రానున్నారు.
- ఎనిమిది రోజుల మిషన్‌లో భాగంగా సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు.
- వాస్తవానికి జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరిగి ప్రయాణం కావాల్సి ఉండగా వ్యోమ నౌక (స్టార్ లైనర్)లో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ఈ ఇద్దరు వ్యోమగాములూ అంతరిక్షంలో చిక్కుకుపోయారు.
- ఈ సమస్యను పరిష్కరించి వారిని తిరిగి భూమి మీదకు తీసుకొచ్చేందుకు స్పేస్ ఎక్స్ క్రూ 9 మిషన్‌ను నాసా చేపట్టింది.

## ప్లూటో మూన్‌పై కార్బన్ డయాక్సైడ్



- మరుగుజ్జు గ్రహం ప్లూటోకు అతిపెద్ద చంద్రుడైన 'చరోన్' పై కార్బన్ డయాక్సైడ్ (బొగ్గుపులుసు వాయువు), హైడ్రోజన్ పెరాక్సైడ్ వాయువులున్నాయి.
- వీటి ఉనికిని జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ (JWST) సహాయంతో అమెరికాలోని సౌత్‌వెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తల నేతృత్వంలోని బృందం తొలిసారి గుర్తించింది.
- బాహ్య సౌర వ్యవస్థలో మంచు ఎలా ఆవిర్భవించింది, తర్వాత ఎలాంటి మార్పులకు లోనయింది తెలుసుకునేందుకు ఈ పరిణామం ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయి.
- ప్లూటోకు ఐదు సహజ చందమామలు ఉన్నాయి. వాటిలో చరోన్ అతిపెద్దది. 1978లో దీన్ని కనుగొన్నారు.
- చరోన్‌పై మంచు, అమ్మోనియా, కర్బన సమ్మేళనాల ఉనికి గతంలోనే బయటపడింది.



మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### పవర్‌గ్రిడ్‌లో...

**పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో ఇంజినీర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 802
- **పోస్టులు:** డిప్లొమా ట్రెయినీ (ఎలక్ట్రికల్, సివిల్), జూనియర్ ఆఫీసర్ ట్రెయినీ హెచ్ఆర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్), అసిస్టెంట్ ట్రెయినీ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్)
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్, హెచ్ఆర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 12
- **వెబ్‌సైట్:** https://www.powergrid.in

### హైదరాబాద్ ఐఐటీలో...

**హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 31
- **పోస్టులు:** సూపరింటెండెంట్ ఇంజినీర్, పీఆర్వో, స్టాఫ్ నర్స్, అకౌంటెంట్, జేఈ (ఎలక్ట్రికల్), జూనియర్ టెక్నీషియన్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 10
- **వెబ్‌సైట్:** https://iith.ac.in

### ఎన్‌హెచ్‌బీలో...

**న్యూఢిల్లీలోని నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బీ)లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- **విభాగాలు:** క్రెడిట్, ఆడిట్, డేటా సైన్స్, ఇన్‌స్పెక్షన్, కాంప్లెన్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 1
- **వెబ్‌సైట్:** https://www.nhb.org.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: జనరల్ ఎస్సే, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# నిజాం సంస్థానంలో అధికారిక రేడియో పేరు ఏమిటి?

గ్రూప్స్ ప్రత్యేకం
చరిత్ర బిట్స్

**అక్టోబర్ 20 తరువాయి..**

**290. హైదరాబాద్ రాజ్యంలో మొదటి గ్రంథాలయంగా దేన్ని పేర్కొంటారు?**
1. శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం
2. రాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయం
3. సోమసుందర్ మొదలియార్ 'సికింద్రాబాద్ గ్రంథాలయం'
4. యంగ్‌మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ లైబ్రరీ

**291. కింది వాటిని జత చేయండి.**

| గ్రంథాలయం | స్థాపక సంవత్సరం |
|---|---|
| 1. ఆంధ్ర సంవర్ధిని | ఎ. 1901 (హైదరాబాద్) |
| 2. శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం | బి. 1905 (సికింద్రాబాద్) |
| 3. రాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయం | సి. 1906 (హైదరాబాద్) |
| 4. విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి | డి. 1904 (హనుమకొండ) |

1. 1-ఎ 2-బి 3-సి 4-డి
2. 1-డి 2-సి 3-బి 4-ఎ
3. 1-సి 2-డి 3-ఎ 4-బి
4. 1-బి 2-ఎ 3-డి 4-సి

**292. 1901 సంవత్సరానికి ముందు నిజాం రాజ్యంలో గ్రంథాలయాలకు సంబంధించి కింది అంశాలను జత చేయండి.**

| | |
|---|---|
| ఎ. సోమసుందర్ మొదలియార్ సికింద్రాబాద్ లైబ్రరీ | 1.1872 |
| బి. యంగ్‌మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ లైబ్రరీ | 2. 1879 |
| సి. అసఫియా స్టేట్ లైబ్రరీ | 3. 1891 |
| డి. భారత్ గుణవర్ధక్ సంస్థ లైబ్రరీ | 4. 1895 |

1. 1-ఎ 2-బి 3-సి 4-డి
2. 1-డి 2-సి 3-బి 4-ఎ
3. 1-సి 2-డి 3-ఎ 4-బి
4. 1-బి 2-ఎ 3-డి 4-సి

**293. కింది వాటిలో సరికాని (తప్పు) వ్యాఖ్య/ వ్యాఖ్యలను గుర్తించండి.**
1. సాంస్కృతిక వికాసోద్యమంలో భాగంగా హైదరాబాద్‌లో ప్రారంభమైన మొదటి ఉద్యమంగా గ్రంథాలయోద్యమాన్ని అభివర్ణిస్తారు
2. తెలంగాణలో తెలుగు భాషాభివృద్ధి లక్ష్యంగా హిందూ సోషల్ క్లబ్‌ను స్థాపించారు
3. ఆంధ్ర మహాసభ ఏర్పడే వరకు తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక, వైజ్ఞానిక వికాసానికి 'ఆంధ్ర జన కేంద్ర సంఘం' సంస్థ కృషి చేసింది

1. 1 2. 2 3. 3 4. 1,3

**294. ఏకైక హిందూ దివాన్ కిషన్ పెర్షాద్ ఏ నిజాం వద్ద పని చేశారు?**
1. నాలుగో నిజాం 2. ఐదో నిజాం
3. ఆరో నిజాం 4. ఏడో నిజాం

**295. కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ):** హైదరాబాద్ రాజ్యంలో కమ్యూనిస్టు పార్టీ 1939లో ఆవిర్భవించింది
**కారణం(ఆర్) :** తెలంగాణ ప్రాంతంలో రైతాంగం ఉద్యమం 1946-1951 మధ్య తెలంగాణ సాయుధ పోరాటంగా మారింది
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే , (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**296. హైదరాబాద్ సంస్థానంలో కాంగ్రెస్ ఎప్పుడు తమ పార్టీ శాఖను ఏర్పాటు చేసింది?**
ఎ. 1940, సెప్టెంబర్ 1
2. 1939, ఫిబ్రవరి 5
బి. 1938, ఫిబ్రవరి 5
4. 1940, అక్టోబర్ 1

**297. దేశ్‌ముఖ్‌ల (భూ స్వాములు) దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు అనేక పోరాటాలు చేశారు. ఈ అంశానికి సంబంధించి కింది వాటిని జత చేయండి.**

| పోరాటం | ఎవరిపైన |
|---|---|
| 1. బేతవోలు | ఎ. తడకమళ్ల సీతారామచంద్రరావు |
| 2. షేక్‌బందగీ భూ పోరాటం | బి. రాపాక రామచంద్రారెడ్డి |
| 3. కొలనుపాక రైతు పోరాటం | సి. నవాజ్ తురాజ్‌యార్ జంగ్ |
| 4. మునుగోడు రైతుల తిరుగుబాటు | డి. కంచర్ల రామిరెడ్డి |

1. 1-ఎ 2-బి 3-సి 4-డి
2. 1-డి 2-సి 3-బి 4-ఎ
3. 1-సి 2-డి 3-ఎ 4-బి
4. 1-బి 2-ఎ 3-డి 4-సి

**298. గిరిజన తిరుగుబాట్లకు సంబంధించి కింది అంశాలను జత చేయండి.**

| తిరుగుబాటు | కాలం |
|---|---|
| 1. కుమ్రం భీం | ఎ. 1879-80 |
| 2. నాయక్ పోడ్, కోలాం | బి. 1938-40 |
| 3. కొండరెడ్లు | సి. 1857-60 |
| 4. రాంజీగోండ్ | డి. 1915-16 |

1. 1-ఎ 2-బి 3-సి 4-డి
2. 1-డి 2-సి 3-ఎ 4-బి
3. 1-సి 2-డి 3-ఎ 4-బి
4. 1-బి 2-ఎ 3-డి 4-సి

**299. కింది వాటిలో సరైన వ్యాఖ్య/ వ్యాఖ్యలను గుర్తించండి.**
1. తెలంగాణ రైతు సాయుధ పోరాటం లక్ష్యం 'భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం'
2. ఈ పోరాటం వల్ల భూస్వాములు, రజాకార్ల దురాఘాతాల నుంచి వేలాది తెలంగాణ గ్రామాలు విముక్తి పొందాయి
3. తెలంగాణలో సాయుధ పోరాటాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టింది

1. 1 2. 2 3. 1, 2 4. 3



**300. నిజాం సంస్థానంలో అధికారిక రేడియో పేరు ఏమిటి?**
1. దక్కన్ రేడియో 2. నిజాం రేడియో
3. భాగ్యనగర్ రేడియో
4. ఏదీకాదు

**301. సరైన వ్యాఖ్య లేదా సంస్థను గుర్తించండి.**
1. తెలంగాణ రాజ్యంలో 'నిజాం స్టేట్ రైల్వే'లో భాగంగా 1932లో దేశంలోనే మొదటి రోడ్డు రవాణా సంస్థను ఏర్పాటు చేశారు
2. ఈ సంస్థ పేరు 'నిజాం రాష్ట్ర రైల్ అండ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్'
3. 1936 నాటికే హైదరాబాద్ నుంచి తెలంగాణలోని అన్ని జిల్లాలకు బస్సులు నడపడం ప్రారంభమయ్యింది

1. 1 2. 2 3. 1, 2 4. 1, 2, 3

**302. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్ర మహాసభలు, వాటి అధ్యక్షులను జత చేయండి.**

| | |
|---|---|
| 1. నిజామాబాద్ సభ (1937) | ఎ. మందుముల నరసింహారావు |
| 2. హైదరాబాద్ సభ (1943) | బి. కొండా వెంకట రంగారెడ్డి |
| 3. ఖమ్మం సభ (1945) | సి. రావి నారాయణరెడ్డి |
| 4. కరీంనగర్ సభ (1946) | డి. బద్దం ఎల్లారెడ్డి |

1. 1-ఎ 2-బి 3-సి 4-డి
2. 1-డి 2-సి 3-బి 4-ఎ
3. 1-సి 2-డి 3-ఎ 4-బి
4. 1-బి 2-ఎ 3-డి 4-సి

**303. కింద ఇచ్చిన రెండు వ్యాఖ్యల్లో ఒకటి ప్రతిపాదన(ఎ) రెండోది కారణం(ఆర్), వీటిని దృష్టిలో పెట్టుకుని సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన: (ఎ) :** తెలంగాణలో కమ్యూనిజం వైపు ఆకర్షితులైె కొంత మంది విద్యార్థులు 1939, డిసెంబర్‌లో 'కామ్రేడ్స్ అసోసియేషన్'ను స్థాపించారు
**కారణం (ఆర్) :** తర్వాత కాలంలో కామ్రేడ్స్ అసోసియేషన్ కమ్యూనిస్టు పార్టీలో కలిసిపోయింది
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**304. తెలంగాణ ప్రాంతంలో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ పోరాటంగా మారిన కాలం?**
1. 1935-39 2. 1946-51
3. 1950-55 4. ఏదీకాదు

**305. కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ):** ఉర్దూ భాషలో స్వచ్ఛంద కార్యకర్త 'రజాకార్' పేరుతో పిలిచేవారు
**కారణం(ఆర్):** తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్ల చేతిలో హత్యకు గురైన తొలి ఆర్య సమాజ కార్యకర్త డాక్టర్ నారాయణ రెడ్డి
1.(ఎ)(ఆర్) రెండూ సరైనవే, (ఆర్)(ఎ)కు సరైన వివరణ
2.(ఎ)(ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**306. తెలంగాణ సాయుధ పోరాటానికి ఎవరిని పితామహుడిగా భావిస్తారు?**
1. దాశరథి రంగాచార్యులు
2. రావి నారాయణరెడ్డి
3. బద్దం ఎల్లా రెడ్డి
4. ముఖ్దూం మొహినోద్దీన్

**307. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గిరిజనుల్లో ఉద్యమ చైతన్యాన్ని పెంపొందించడానికి కృషి చేసిన సంస్థ?**
1. ఆర్య సమాజం
2. కమ్యూనిస్టు పార్టీ
3. పీపుల్స్ వార్ గ్రూప్
4. జననాట్య మండలి

**308. గిరిజన ఉద్యమాలు ఏ పార్టీ నాయకత్వంలో ఉధృతమయ్యాయి?**
1. జనసంఘ్ పార్టీ
2. మావోయిస్ట్ పార్టీ
3. కమ్యూనిస్టు పార్టీ 4. కాంగ్రెస్ పార్టీ

**309. కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) :** కామ్రేడ్స్ అసోసియేషన్ భారత్ విద్యార్థి సమాఖ్యకు అనుబంధంగా పని చేసింది
**కారణం(ఆర్):** కామ్రేడ్స్ అసోసియేషన్ మొదటి సమావేశాన్ని 1939, డిసెంబర్ 13న హైదరాబాద్‌లోని షహమత్‌గంజ్ మార్వాడీ పాఠశాలలో నిర్వహించారు
1.(ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2.(ఎ) కారణం (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3.(ఎ) సరైనది, (ఆర్) తప్పు
4.(ఎ) తప్పు, (ఆర్) సరైనది

**310. తెలంగాణ సాయుధ పోరాటంపై పుస్తకాలు వాటి రచయితలను జత పరచండి.**

| | |
|---|---|
| 1. తెలంగాణ పోరాట స్మృతులు | ఎ. కె.వి. రమణారెడ్డి |
| 2. భువన గోష | బి. ఆరుట్ల రాంచంద్రారెడ్డి |
| 3. తెలంగాణ | సి. అయ్యపు వెంకటరమణయ్య |
| 4. నాజీ నైజం | డి. వట్టికోట ఆళ్వార్ స్వామి |

1. 1-ఎ 2-బి 3-సి 4-డి
2. 1-డి 2-సి 3-బి 4-ఎ
3. 1-సి 2-డి 3-ఎ 4-బి
4. 1-బి 2-ఎ 3-డి 4-సి

**311. కమ్యూనిస్టుల సాయుధ పోరాట ఫలితంగా ఏ సంవత్సరంలో భూ సంస్కరణలు వచ్చాయి?**
1. 1949 2. 1945
3. 1940 4.1952

**312. కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
**ప్రతిపాదన (ఎ) :** నల్లగొండ తాలుకా మంగళపల్లికి చెందిన 11 సంవత్సరాల వయసున్న రాములమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని ప్రాణాలు అర్పించిన మొదటి మహిళ
**కారణం(ఆర్):** తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు ముఖ్యంగా గిరిజన, కోయ, చెంచు స్త్రీలు తమ గట్టి మద్దతును కమ్యూనిస్టు విప్లవకారులకు, గెరిల్లా దళాలకు ఇచ్చి పోరాడారు.
1.(ఎ) (ఆర్) రెండూ సరైనవే , (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2.(ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**313. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు అవలంబించిన పద్ధతి?**
1. ఆంధ్ర థీసీస్
2. త్రివ్యూహ పద్ధతి
3. సత్యాగ్రహ పద్ధతి
4. మావో సేటూంగ్ విధానం

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్

**సమాధానాలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 290. 3 | 291. 4 | 292. 1 | 293. 2 | 294. 3 | 295. 2 | 296. 3 |
| 297. 1 | 298. 4 | 299. 3 | 300. 1 | 301. 4 | 302. 1 | 303. 1 |
| 304. 2 | 305. 2 | 306. 2 | 307. 4 | 208. 3 | 309. 2 | 310. 4 |
| 311. 1 | 312. 1 | 313. 2 | | | | |